www.aksharadarbar.com
శనివారం 05, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :206 | పేజీలు : 07 | వెల : 05

కన్నీటి నివాళి

- జనహృదయ నేతకు తుది వీడ్కోలు
- అశ్రునయనాల మధ్య నరేష్‌రెడ్డి అంత్యక్రియలు
- పురుషోత్తమాయగూడెంలోని వ్యవసాయ క్షేత్రంలో దహన సంస్కారాలు
- అంతిమయాత్రలో పాల్గొని పాడెమోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

06

దద్దరిల్లిన దండకారణ్యం

- పచ్చటి అడవుల్లో నెత్తుటిధారలు
- మావోయిస్టుల డెన్‌లోకి భద్రతా దళాలు
- ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే అత్యంత భారీ ఎన్‌కౌంటర్
- 31కి చేరిన మృతుల సంఖ్య..
- బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ వెల్లడి
- మృతుల పేర్లు, ఫోటోలు విడుదల చేయండి
- పౌర హక్కుల సంఘం నేతల డిమాండ్
- మృతుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అగ్రనేతలు ?

02

అలిపిరి @ఆశన్న!

- సీఎం చంద్రబాబునాయుడుపై జరిగిన దాడిలో ఆశన్న కీలక భూమిక
- ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి హోంమంత్రి మాధవరెడ్డి, ఐపీఎస్ అధికారి ఉమేష్ చంద్రపై దాడికి పాల్పడింది కూడా ఆశన్నేనని పోలీసుల వెల్లడి
- మిలిటరీ దాడుల్లో నిపుణుడిగా ఆశన్న ప్రత్యేకత
- ఆయన స్వగ్రామం ములుగు జిల్లాలోని లక్ష్మీదేవిపేట
- వరంగల్ లో చదువుతూ తొలుత ఆర్‌ఎస్‌యు సిటీ బాధ్యతల నిర్వహణ
- అజ్ఞాతంలోకి వెళ్లాక స్టేషన్ ఘణపురం దళ కమాండర్ గా కార్యకలాపాలు
- సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచిన ఆశన్న... మోస్ట్ వాంటెడ్ గా ప్రకటన
- చత్తీస్ గడ్ ఎన్ కౌంటర్ తో ఆయనపై మరోసారి చర్చ

07

క్రెడాయ్ బ్రాండ్ ఎర్రబెల్లి!

- బిల్డర్ గా నిర్మాణ రంగంలో ట్రెండ్ సెట్టర్
- పట్టుదలే పెట్టుబడిగా ఒక్కో మెట్టు ఎక్కుతూ అంచెలంచెలుగా ఎదుగుదల

బిజినెస్ లైఫ్ స్టైల్

- పేపర్ బాయ్‌గా ప్రారంభమైన కెరీర్ క్రెడాయ్ లో కీలక భూమిక వరకు
- తనదైన శైలితో టాప్ బిల్డర్‌గా రూపాంతరం
- గుండె ధైర్యమే కొండంత అండగా ముందుకు
- పరకాల నుంచి చారిత్రక ఓరుగల్లు దాకా స్ఫూర్తిదాయక ప్రస్థానం
- నేటి యువతకు ఆదర్శప్రాయం..
- క్రెడాయ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డిపై 'అక్షరదర్బార్' ప్రత్యేక కథనం

- లోపలి పేజీల్లో

ఉత్సాహంతో శ్రమించడం.. అలసటను ఆనందంగా అనుభవించడం.. ఇవి విజయాన్ని కాంక్షించే వారి ప్రాథమిక లక్షణాలు.. ఈ సూక్తిని ఆచరణలో చేసి చూపారు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి. సవాళ్లను స్వీకరిస్తూ, అవకాశాలను అందిపుచ్చుకుంటూ, అవరోధాలు అధిగమిస్తూ ఒక్కో మెట్టు ఎక్కారు. గల్లీలో పేపర్ బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి పట్టుదలే పెట్టుబడిగా నేడు చారిత్రక ఓరుగల్లులో పేరుమోసిన బిల్డర్‌గా అవతరించాడు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యంత పెద్దదైన నిర్మాణ రంగంలో నిలదొక్కుకోవడం అంత సులువేం కాదు. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ఎవరి సపోర్ట్ లేకుండా ఒంటరిగా రియల్ ఎస్టేట్... ఆ తర్వాత బిల్డర్ గా నిర్మాణ రంగంలో అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. చేతిలో కోట్ల రూపాయల పెట్టుబడి లేకపోయినా గుండెనిండా సంకల్ప బలంతో ముందుకుసాగారు. తనదైన శైలీలో వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించారు. నిర్మాణ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయి) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి తన స్వగ్రామం హనుమకొండ జిల్లా పరకాల నుంచి వరంగల్ నగరం దాకా సాగించిన ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. అన్ని అవకాశాలు ఉండి.. ఆత్మస్థైర్యం, సంకల్పబలం లేక భవిష్యత్‌ను అంధకారమయం చేసుకుంటున్న యువతకు తిరుపతిరెడ్డి జీవితం ఆదర్శప్రాయం.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

తెలుగు దినపత్రిక వరంగల్ సంపుటి :02 సంచిక :175 పేజీలు

గోదాముల్లో గోల్‌మాల్!

హనుమకొండ ఎంఎల్ఎస్

గోదాం ఇన్‌చార్జిపై వేటు!

02

- డిప్యూటీ తహసీల్దార్ శైలజ బదిలీ
- ఆమెతో పాటు అసిస్టెంట్ మహేందర్ కు స్థానచలనం

అక్షర దర్బార్ ఎఫెక్ట్

- గోదాం ఇన్‌చార్జిగా మమత, అసిస్టెంట్‌గా సాయినాథ్ నియామకం
- 'అక్షరదర్బార్' వరస కథనాల ఎఫెక్ట్

పౌరసరఫరాల సంస్థకు చెందిన హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించిన డిప్యూటీ తహసీల్దార్ శైలజపై వేటు పడింది. ఆమె పౌరసరఫరాల సంస్థ హనుమకొండ జిల్లా మేనేజర్ (డీఎం) కార్యాలయానికి బదిలీ అయ్యారు. శైలజతో పాటు ఈ గోదాం అసిస్టెంట్ మహేందర్ ను కూడా డీఎం కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంలో జరిగిన అవతవకలపై 'అక్షర దర్బార్' వరుస కథనాలు ప్రచురించింది. స్పందించిన ఉన్నతాధికారులు విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై వేటు వేశారు.

–అక్షరదర్బార్, హనుమకొండ

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఎంఎల్ఎస్ పాయింట్ తూకం ఆమ్‌దాన్!
ప్రతి నెలా రూ.15 లక్షలు!

గోల్ మాల్!

క్వింటాల్‌కు రూ.400
పీడీఎస్‌లో సన్న బియ్యం వసూళ్లు!

పౌరసరఫరాల శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అక్షర దర్బార్ పత్రికలో ప్రచురితమైన వరుస కథనాలు..

- డిప్యూటీ తహసిల్దార్ శైలజ బదిలీ
- ఆమెతో పాటు అసిస్టెంట్ మహేందర్ కు స్థానచలనం
- గోదాము ఇంచార్జిగా మమత, అసిస్టెంట్ గా సాయినాథ్ నియామకం
- ఇద్దరూ బాధ్యతలు చేపట్టి విధులు

హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాము ఇంచార్జిపై వేటు!

'అక్షరదర్బార్' వరుస
కథనాల ఎఫెక్ట్

అక్షరదర్బార్, హనుమకొండ :

పౌరసరఫరాల సంస్థకు చెందిన హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించిన డిప్యూటీ తహసిల్దార్ శైలజపై వేటు పడింది. ఆమె పౌరసర ఫరాల సంస్థ హనుమకొండ జిల్లా మేనేజర్ (డీఎం) కార్యా లయానికి బదిలీ అయ్యారు. శైలజతో పాటు ఈ గోదాము అసిస్టెంట్ మహేందర్ ను కూడా డీఎం కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద నెలా 265 రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్న సుమారు 2500 టన్నుల బియ్యాన్ని తూకం వేయకుండా బ్యాగుల లెక్కన డీలర్లకు అందజేస్తుండటం, ఈ క్రమంలో క్వింటాకు సగటున మూడు కిలోల చొప్పున బియ్యాన్ని రేషన్ బియ్యాన్ని నొక్కేస్తుండటం, తద్వారా ప్రతినెల గోదాము వద్ద మిగులుతున్న సుమారు 750 క్వింటాళ్ల రైస్ ను మార్కెట్ కు తరలించడం ద్వారా అక్రమార్కులు రూ.15 లక్షల ఆదాయాన్ని పొందుతుండటం, సన్న బియ్యం అందజేత పేరా డీలర్ల నుంచి అదనంగా వసూళ్లకు పాల్పడుతుం డటం, ఇలా ఏటా దాదాపు రూ.2 కోట్ల అక్రమార్జనను కొందరు వాటాలుగా పంచుకుంటున్న తీరుపై ఇటీవల 'అక్షరదర్బార్' పత్రికలో మూడు రోజుల పాటు వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. పౌరసరఫరాల సంస్థలో ఈ కథనాలు కలకలం రేపాయి. హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద జరుగుతున్న అక్రమ దందాపై తీవ్ర చర్చ సాగింది. ఈ కథనాలపై స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు ఇక్కడ జరుగుతున్న అక్రమాలను సీరియస్ గా తీసుకుని తమ నెట్ వర్క్ ద్వారా సమాచా రాన్ని సేకరించారు. ఈ క్రమంలో హనుమకొండ గోదాము ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించిన డిప్యూటీ తహసిల్దార్ శైలజను, అసిస్టెంట్ మహేందర్ ను కూడా బదిలీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు వీరిద్దరిని హనుమ కొండ పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయానికి బదిలీ చేస్తూ కొద్దిరోజుల క్రితం ఉత్తర్వులు వెలుపడ్డాయి. శైలజ స్థానంలో పౌరసరఫల సంస్థ డీఎం కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ మమతను హనుమకొండ గోదాము ఇన్చార్జిగా నియమించినట్లు తెలిసింది. ఆమెతో పాటు ఈ గోదాము అసిస్టెంట్ గా సాయినాథ్ నియామకం జరిగినట్లు సమాచారం. వీరిద్దరూ హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాము బాధ్యతలు చేపట్టి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

- పచ్చటి అడవుల్లో నెత్తుటిధారలు
- మావోయిస్టుల డెన్‌లోకి భద్రతా దళాలు
- ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే అత్యంత భారీ ఎన్‌కౌంటర్
- 31కి చేరిన మృతుల సంఖ్య..
- బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ వెల్లడి
- మృతుల పేర్లు, ఫొటోలు విడుదల చేయండి
- పౌర హక్కుల సంఘం నేతల డిమాండ్
- మృతుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అగ్రనేతలు ?
- పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావుతోపాటు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి తక్కళ్లపల్లి వాసుదేవరావు ఉన్నట్లు అనుమానాలు

ఈ ఇద్దరికీ ఓరుగల్లుతో అనుబంధం

- ఉన్నత విద్య అభ్యసిస్తూనే అడవిబాట..
- కుటుంబసభ్యులతోపాటు బంధుమిత్రుల్లోనూ తీవ్ర ఆందోళన

దద్దరిల్లిన దండ కారణ్యం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: కాల్పులమోతతో దండకారణ్యం దద్దరిల్లుతోంది. పచ్చటి అడవి మరోమారు నెత్తురోడింది. మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొద టిసారిగా నిన్న అత్యంత భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసు కుంది. దంతెవాడ జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఇప్పటి వరకు 31 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నా మని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. ఐదుగురు మావోయిస్టు సీనియర్ కమాండర్లు ఉన్నట్లు గుర్తించామ న్నారు. మృతుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు కమలేష్, నీతి, సురేష్, సలాం ఉన్నట్లు తెలిపారు. మిగతా మృతుల వివరాలను గుర్తించే పనిలో ఉన్నట్లు వెల్ల డించారు. 28 మృతదేహాలను దంతేవాడకు, 3 మృతదే హాలను ట్రాక్టరల్లో నారాయణపూర్‌కు తరలించారు. కాగా.. ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకిచెందిన అగ్రనేతలు నేలకొరిగినట్లు వార్తలొస్తున్నారు. ఏపీకి చెందిన జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్‌తోపాటు ములుగు జిల్లాకు చెందిన దండకారణ్య స్పెషల్ కమిటీ కార్యదర్శి తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరికీ ఓరుగల్లుతో ప్రత్యేక అనుబంధం ఉంది. పార్టీలో కీలకస్థాయిలో పనిచేస్తున్న ఈ ఇద్దరూ వరంగల్‌లో చదు వుకుంటూనే అడివిబాట పట్టారు. దీంతో ఆయా కుటుంబాలతోపాటు బంధుమిత్రుల్లోనూ తీవ్ర ఆందోళన



వ్యక్తమవుతోంది.

పక్కా సమాచారంతో...

దాదాపు 40 నుంచి 50 మంది మావోయిస్టులు సమావేశం అయ్యారని సమాచారం అందడంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ చెప్పారు. దంతెవాడ, నారాయణపూర్ డీఆర్జీ, ఎస్‌టీఎఫ్ బృందాలతో సంయుక్త ఆపరేషన్ చేపట్టామన్నారు. మా బృందాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తుండగా మావోయిస్టు లకు భద్రతా దళాలకు మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగా యని వెల్లడించారు. ఈ ఘటనలో 31 మంది మావోయి స్టులు చనిపోయారని చెప్పారు. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లో నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఏపీ పౌర హక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. అలాగే మృతుల ఫోటోలు, వివరాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అగ్రనేతలు ఉన్నంత వల్లే మృతుల వివరాలు వెల్లడించడం లేదా అని వారు ప్రశ్నించారు.

ఓరుగల్లుతో నంబాలకు అనుబంధం

2018లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి తప్పుకు న్నాక ఆయన స్థానంలో నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్‌ను ప్రధాన కార్యదర్శిగా పార్టీ నియమించింది. కేశవరావు శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేటకు చెందిన వారు. ఆయన తండ్రి వాసుదేవ రావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీ (నిట్) నుంచి కేశవరరావు బీటెక్ పూర్తి చేశారు. రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు పీపుల్స్‌వార్ పార్టీ సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితుల య్యారు. ఎంటెక్ మధ్యలోనే వదిలేసి ఉద్యమబాట పట్టారు. 40 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్న ఆయన తలపై ఇటీవల ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ. కోటి రూపాయల రివార్డు ప్రకటించింది. ప్రకాష్, నరసన్న, రంగన్న వంటి మారు పేర్లున్న కేశవరావుకు యంత్రాల తయారీ, ఆపరేటింగ్‌లో నిపుణులుగా పేరుంది.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఉత్సాహంతో శ్రమించడం.. అలసటను ఆనందంగా అనుభవించడం.. ఇవి విజయాన్ని కాంక్షించే వారి ప్రాథమిక లక్షణాలు.. ఈ సూక్తిని ఆచరణలో చేసి చూపారు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి. సవాళ్లను స్వీకరిస్తూ, అవకాశాలను అందిపుచ్చుకుంటూ, అవరోధాలు అధిగమిస్తూ ఒక్కో మెట్టు ఎక్కారు. గల్లీలో పేపర్ బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి పట్టుదలే పెట్టుబడిగా నేడు చారిత్రక ఓరుగల్లులో పేరుమోసిన బిల్డర్‌గా అవతరించాడు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యంత పెద్దదైన నిర్మాణ రంగంలో నిలదొక్కుకోవడం అంత సులువేం కాదు. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ఎవరి సపోర్ట్ లేకుండా ఒంటరిగా రియల్ ఎస్టేట్... ఆ తర్వాత బిల్డర్ గా నిర్మాణ రంగంలో అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. చేతిలో కోట్ల రూపాయల పెట్టుబడి లేకపోయినా గుండెనిండా సంకల్ప బలంతో ముందుకు సాగారు. తనదైన శైలీలో వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించారు. నిర్మాణ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయి) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి తన స్వగ్రామం హనుమకొండ జిల్లా పరకాల నుంచి వరంగల్ నగరం దాకా సాగించిన ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. అన్ని అవకాశాలు ఉండి.. ఆత్మస్థైర్యం, సంకల్పబలం లేక భవిష్యత్‌ను అంధకారమయం చేసుకుంటున్న యువతకు తిరుపతిరెడ్డి జీవితం ఆదర్శప్రాయం.

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

క్రెడాయ్ బ్రాండ్ ఎర్రబెల్లి!

బిల్డర్ గా నిర్మాణ రంగంలో ట్రెండ్ సెట్టర్

పట్టుదలే పెట్టుబడిగా ఒక్కో మెట్టు ఎక్కుతూ అంచెలంచెలుగా ఎదుగుదల

- పేపర్ బాయ్‌గా ప్రారంభమైన కెరీర్ క్రెడాయ్ లో కీలక భూమిక వరకు
- తనదైన శైలితో టాప్ బిల్డర్ గా రూపాంతరం
- గుండె ధైర్యమే కొండంత అండగా ముందుకు
- పరకాల నుంచి చారిత్రక ఓరుగల్లు దాకా స్ఫూర్తిదాయక ప్రస్థానం
- నేటి యువతకు ఆదర్శప్రాయం..
- క్రెడాయ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డిపై' అక్షరదర్బార్' ప్రత్యేక కథనం

బిజినెస్ లైఫ్ స్టైల్

విద్యార్థి నాయకుడిగా..

పోరాటాల పురిటిగడ్డ పరకాలలో 1970లో ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి జన్మించారు. ఆయనకు భార్య కవిత, ఇద్దరు కుమారులు సాయిభరధ్వాజ్‌రెడ్డి, సాయి అనురాగ్‌రెడ్డి ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు సాయి భరద్వాజ్ రెడ్డి అమెరికా, చిన్న కుమారుడు సాయిఅనురాగ్ రెడ్డి ఇండియాలో జాబ్ చేస్తున్నారు. తిరుపతి రెడ్డి చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు ఒంటపట్టించుకుంటూ పెరిగారు. చదువుకునే రోజుల్లో విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలపై తనదైన శైలిలో ఉద్యమాల్లో పాల్గొన్నారు. అనతికాలంలోనే విద్యార్థిగా గుర్తింపు దక్కించుకున్నారు. చదువు పూర్తయ్యాక ఖాళీగా ఉండకుండా పరకాలలో పేపర్ బాయ్‌గా పనిచేయటం మొదలుపెట్టి తన కెరీర్ ప్రారంభించారు. తర్వాత చిన్నాచితక పనులు చేసినప్పటికీ ఆవేవీ ఆయనకు సంతృప్తినివ్వలేదు. సొంతంగా ఏదైనా వ్యాపారం చేయాలని, నలుగురికి ఉపాధి కల్పించాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా రియల్ ఎస్టేట్ రంగంవైపు అడుగులు వేశారు. 1995లో మూడు బిల్డింగులు కట్టి విక్రయించారు. 1996లో పరకాల ప్రాంతంలో సుమారు 5 ఎకరాల్లో లేఅవుట్ చేసి తన వ్యాపార సామ్రాజ్యానికి పునాధిరాయి వేసుకున్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు..

క్రెడాయ్ అధ్యక్షుడిగా తన ఆధ్వర్యంలో తిరుపతిరెడ్డి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. కరోనా సమయంలో పెద్ద ఎత్తున క్రెడాయ్ నుంచి ప్రజలకు సర్వీస్ అందజేశారు. క్రెడాయ్ సభ్యుల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల కోసం ఫండ్ ఏర్పాటు చేశారు. గత ఏడాది భారీ వర్షాల వల్ల ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామం వరద ముంపునకు గురైనప్పుడు టీవీ 9తో కలిసి వాగులు దాటి వెళ్లి ఆ గ్రామంలో 150 మంది గ్రామస్తులకు రేషన్, బియ్యం, దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. అంతేకాదు జిడబ్ల్యుఎంసీ కమిషనర్ సూచనతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 500 మందికి దుప్పట్లు, 1000 మందికి భోజనాలు సమకూర్చారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1000 ట్రీగార్డులను అందజేశారు. హనుమకొండలోని క్రెడాయి కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించి 154 మంది నుంచి సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ వారికి అందజేశారు.

2004లో నిర్మాణ రంగంలో అడుగు..

2004 సంవత్సరంలో సొంతంగా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన తిరుపతిరెడ్డి అంచెలంచెలుగా ఎదిగారు. 20 ఏండ్ల కాలంలో ఇప్పటి వరకు మొత్తం 12 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేశారు. క్రెడాయ్ లో రెండు పర్యాయాలు ఈసీ మెంబర్‌గా, జాయింట్ సెక్రటరీగా, వైస్ ప్రసిడెంట్‌గా, ఒక టర్మ్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలోనే 2023 జూలై 25న క్రెడాయ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వినూత్న ఆలోచనలు, విభిన్న వ్యాపార దృక్పథం, సభ్యుల సహకారంతో అనతికాలంలోనే క్రెడాయ్ ని శక్తిమేర మరింత బలోపేతం చేసే పనిలో ఉన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత నిర్మాణ రంగంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్‌లో క్రెడాయ్ అధ్యక్షుడిగా సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. వినియోగదారులకు, బిల్డర్లు, కార్మికులు, భూయజమానులకు సంధానకర్తగా వ్యవహరిస్తూ క్రెడాయ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తున్నారు. బిల్డర్లకు, వినియోగదారులకు, కార్మికులకు, భూయజమానులకు మధ్య ఏదైనా సమస్య తలెత్తినప్పుడు పరిష్కరించేందుకు క్రెడాయ్ తరపున ప్రత్యేక కమిటీలు పనిచేస్తుండటం విశేషం.

సోలార్ పవర్ ప్లాంట్లు

కాజీపేటలో గల విద్యారణ్య ఆవాసంలో క్రెడాయ్ తరపున ఐదు కిలోవాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను రూ.5 లక్షలతో ఏర్పాటు చేయాలని ఇటీవల నిర్ణయించారు. ఈ మేరకు ఇక్కడ సోలార్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. తాజాగా హనుమకొండ పరిమళ కాలనీలో ఉన్న సాయి స్పందన అనాధాశ్రమంలో తాజాగా 10 కంప్యూటర్లను సమకూర్చారు. త్వరలో ఈ అనాధాశ్రమంలో రూ.5 లక్షల విలువచేసే సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. ఇలా క్రెడాయ్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో తిరుపతిరెడ్డి తన ప్రత్యేకత చాటుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మారపెల్లి మల్లేష్

రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను విస్తరించాలి

సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మల్లేష్

అక్షర దర్బార్,భూపాలపల్లి: హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిం చాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. శనివారం పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు చట్టబద్ధత కల్పించి రాష్ట్ర వ్యాప్తంగా అన్యా క్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్, పోషాలు కనకం సుమన్ రాకేష్ పాల్గొన్నారు

రైతు భరోసా అందించాలి

వరికెల కిషన్ రావు

అక్షర దర్బార్, పరకాల : ఖరీఫ్ సీజన్ పూర్తయినా రైతుబంధు రాకపోవడంతో రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద నుంచి అధిక వడ్డీకి అప్పులు చేయాల్సి వస్తోందని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా రూ.15000 ఇస్తానని చెప్పి పది నెలలు అవుతున్నా ఇప్పటికీ అందించలేదని మండిపడ్డారు. రైతు భరోసా అందక రైతులు భార్యా బిడ్డల బంగారాన్ని తాకట్టు పెట్టి వ్యవసాయం చేస్తున్నారని వాపోయారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

దుర్గామాత పూజలో ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, నల్లబెల్లి: దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి శనివారం పాల్గొన్నారు. మండలంలోని ఆర్వయ పల్లిలో నిర్మించిన దుర్గామాత అమ్మవా రి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేప ట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, చార్ల శివారెడ్డి, చరణ్ సింగ్ పాల్గొన్నారు

ఫ్యామిటీ డిజిటల్ కార్డ్ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

అక్షర దర్బార్, దుగ్గొండి : ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన డిజిటల్ కార్డు కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం దుగ్గొండి మండలం మధుర గ్రామంలో జరుగుతున్న డిజిటల్ కార్డు కుటుంబ సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహించేటప్పుడు అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలపై ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హత సాధించాలంటే డిజిటల్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటారని అన్నారు. సర్వే నిర్వాహణలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యత టీం సభ్యులదేనన్నారు. కార్యక్ర మంలో దుగ్గొండి తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి మండల అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి ఎంపీ శ్రీధర్ గౌడ్ తో పాటు సర్వేటీం సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సద్దుల బతుకమ్మ నిర్వహణకు ఏర్పాట్లు

పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ రజినీ నవీన్

బతుకమ్మ ఆట స్థలాన్ని చదును చేస్తున్న సిబ్బంది

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో మహిళలు సద్దుల బతుకమ్మ ఆడే స్థలంలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపట్టారు. 13వ వార్డులో బురుజు వద్ద చేపట్టిన పనులను కౌన్సిలర్ శనిగిరపు రజిని నవీన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఆడపడు చులకు అతి ముఖ్యమైన పండుగ బతుకమ్మ పండుగ ను సంతోషంగా జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

'సమత'లో బతుకమ్మ సంబురాలు

అక్షర దర్బార్,తొర్రూరు: తొర్రూరు పట్టణ కేంద్రంలోని సమతా డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా విద్యాసంస్థల కరస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ వెంకన్న, రవీందర్, నవీన్, చంద్రబాను, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

కాక జీవితం ప్రజాసేవకే అంకితమైంది

- కలెక్టర్ రాహుల్ శర్మ
- ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

అక్షర దర్బార్,భూపాలపల్లి: . స్వర్గీయ జి.వెంకటస్వామి జీవితం ప్రజాసేవకే అంకితమైందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్ర పటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ కాకా జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, కలెక్టరేట్ ఏఓ ఖాజా అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

నూకల నరేష్ రెడ్డికి నాగూర్ల నివాళి..

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, ఆయన భౌతికదేహానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిష న్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనవెంట జెండా రాజేష్ ఉన్నారు.

నివాళులర్పిస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

రెండు గ్రామాల్లో కార్డన్ సెర్చ్

పోలీసుల దాడిలో పట్టుబడిన గుడుంబా, బెల్లం పానకం

- 1500 లీటర్ల బెల్లం పానకం
- 35 లీటర్ల గుడుంబా స్వాధీనం

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలంలోని సూర్య నాయక్ తండ, గంగిరేణి గూడెం గ్రామాల్లో శనివారం ఏసీపీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. రెండు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి ఏడుగురు వ్యక్తుల నుండి 1500 లీటర్ల బెల్లం పానకం, 35 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన బానోతు శోభన్, మాలోతు రాజేందర్, సూర్య నాయక్ తండా గ్రామానికి చెందిన జరుపుల లచ్చు, మమత, లావుడియా జమార్, లావుడియా శ్రీనివాస్, మాలోతు రాజుపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో గుడుంబా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో శాయంపేట, పరకాల, ఆత్మకూర్ సీఐలు రంజిత్ రావు, క్రాంతి కుమార్, సంతోష్, ఎక్సైజ్ సీఐ తాతాజీ, రమేష్ చంద్ర, నలుగురు ఎస్సైలు 45 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

హైడ్రాకు హైపవర్స్

- చట్టబద్ధతకు ఆమోదముద్ర
- గెజిట్‌ను విడుదల చేసిన గవర్నర్
- జూలై 19న జీవో 99 ద్వారా హైడ్రా ఏర్పాటు
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాల కూల్చివేత
- పలుచోట్ల తీవ్రమైన వ్యతిరేకత
- న్యాయస్థానాలను ఆశ్రయించిన బాధితులు
- ఆటంకాలు తొలగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ..

అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కు అధికారికంగా హైపవర్స్ వచ్చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన హైడ్రా ఆర్డినెన్స్‌కు గర్నవర్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. హైడ్రా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శనివారం ఆమోద ముద్ర వేశారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్‌పై సంతకం చేసిన గవర్నర్ శనివారం గెజిట్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దింపిన సంగతి తెలిసిందే. జూలై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేయగా.. అప్పటి నుంచి హైడ్రా దూసుకెళ్లింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న అనేక అక్రమ నిర్మాణాలను కూల్చి వేసింది. అయితే ఈ కూల్చివేతలపై పలుచోట్ల తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించగా.. హైడ్రా చట్టబద్ధతపై కోర్టు కూడా ప్రశ్నించింది. జీవో 99పై స్టే ఇవ్వాలంటూ అనేక మంది హైకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ క్రమంలోనే హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది.

నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

కాకాకు నివాళి

ఘనంగా వెంకటస్వామి జయంతి

అక్షరదర్బార్, వరంగల్ : కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత జీ వెంకటస్వామి జయంతిని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాకా చిత్రపటానికి కలెక్టర్ సత్యశారదతో పాటు అడిషనల్ కలెక్టర్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ... గడ్డం వెంకటస్వామి బడుగు, బహీనవర్గాలకు ఆశాజ్యోతిగా, కార్మిక నాయకుడిగా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలంగాణ ప్రత్యే రాష్ట్రం కోసం తపించారని, ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. తెలంగాణ చూసే వరకు తుదిశ్వాస విడువననే నినాదంతో అహర్నిశలు కృషి చేశారని, ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం అనంతరం కన్నుమూశారని అన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

అక్షర దర్బార్ మల్హర్ : అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ తెలిపారు. తాడిచెర్ల దేశబంధం మానేరు నుంచి భూపాలపల్లికి అక్రమంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం మాటువేసి కిషన్ రావు పల్లి అటవీ ప్రాంతంలో భూపాలపల్లి మండలం ఖాసింపల్లి గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్లపై కేసులు నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు. అక్రమంగా మానేరు, వాగుల్లో ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్ వి కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఎస్ వి కళాశాల యాజమాన్యం అధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా డిహెచ్ఎంఓ లలితా దేవి, డిఐఈవో గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లలితాదేవి మాట్లాడుతూ ఎస్వీ కళాశాలలో చదువుకున్న తాను ప్రస్తుతం ఉన్నతోద్యోగం చేస్తున్నానని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిరికొండ శ్రీనివాస చారి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్తత్తులో ఉన్నత లక్ష్యాలను చేరాలంటే విద్య, విజ్ఞానం తోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్ అభితేజ, వైస్ ప్రిన్సిపాల్ శివాజీ గణేష్ పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానిస్తున్న ముఖ్య అతిథులు

నూకల నరేష్ రెడ్డి పాడె మోస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం

కన్నీటి నివాళి

- జనహృదయ నేతకు తుది వీడ్కోలు
- అశ్రునయనాల మధ్య నరేష్‌రెడ్డి అంత్యక్రియలు
- పురుషోత్తమాయగూడెంలోని వ్యవసాయ క్షేత్రంలో దహన సంస్కారాలు
- అంతిమయాత్రలో పాల్గొని పాడెమోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పార్టీలకు అతీతంగా వేలాదిగా తరలివచ్చిన నేతలు, ప్రజాప్రతినిధులు

అక్షరదర్బార్, మహబూబాబాద్ : అశేష జన సందోహం ఆత్మీయ నాయకుడికి తుది వీడ్కోలు పలికింది. పార్టీలకు అతీతంగా తరలివచ్చిన నేతలు, ప్రజాప్రతినిధులు నూకల నరేష్‌రెడ్డికి కన్నీటి నివాళి అర్పించారు. అనారోగ్యంతో కన్నుమూసిన కాంగ్రెస్ రాష్ట్ర నేత, డోర్నకల్ నియోజకవర్గ నాయకుడు నూకల నరేష్‌రెడ్డి అంత్యక్రియలు స్వగ్రామం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ముగిశాయి. నిన్న రాత్రి భౌతికఖాయాన్ని హైదరాబాద్ నుంచి స్వగ్రామం తరలించగా నరేష్‌రెడ్డిని కడసారి చూసేందుకు పార్టీలకు అతీతంగా ప్రజలు వేలాదిగా తరల◌ిచ్చారు. ప్రియతమ నేతను కడసారి చూసి కన్నీటిపర్యంతమయ్యారు. వందల సంఖ్యలో రాజకీయ పార్టీల నాయకులు హాజరై నివాళులర్పించారు. అచేతనంగా పడివున్న తమ ఊరి బిడ్డను చూసి పురుషోత్తమాయగూడెం గుండెపగిలేలా రోదించింది. దారిపొడువునా అంతిమయాత్రలో పాల్గొని నరేష్‌రెడ్డి అమర్ రహే అంటూ అంజలి ఘటించారు.

ప్రముఖుల నివాళి..

రాజకీయ కురువృద్ధుడు, వరంగల్ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి, రాష్ట్రమంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యేలు రాంచంద్రునాయక్, నెహ్రూనాయక్, ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, బలరాంనాయక్, ఎమ్మెల్సీలు సత్యవతిరాథోడ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావుతోపాటు మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డితోపాటు అనేక మంది వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు నరేష్‌రెడ్డి పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. సత్యవతి రాథోడ్ నరేష్‌రెడ్డి భౌతికఖాయం చూసి కన్నీటిపర్యంతమయ్యారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నరేష్‌రెడ్డి అంతిమయాత్రలో పాల్గొని పాడెమోశారు.

మీడియా ముందు నిందితులని ప్రవేశపెట్టిన ఫారెస్ట్ అధికారులు

అరుదైన జీవరాశిపై స్మగ్లర్ల కన్ను

వాలుగా @ రూ.70 లక్షలు!

- వాలుగను తరలిస్తూ పట్టుబడిన స్మగ్లర్లు
- కొనుగోలుదారుల అవతారమెత్తి..
- మేడిపల్లి చెక్ పోస్టు వద్ద పట్టుకున్న అటవీశాఖ అధికారులు
- కాటారం సబ్ డివిజన్ లో కలకలం

అక్షర దర్బార్,కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవులకు ప్రసిద్ధి గాంచినదిగా విరాజిల్లుతున్నది.ముఖ్యంగా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహదేవపూర్,మహాముత్తారం,పలిమెల మండలాల్లో దట్టమైన అడవులు ఉండగా జీవరాశులు సైతం అదే రీతిగా జీవిస్తూ ప్రకృతి పురిటిగడ్డగా పేరొందుతుంది.అయితే కాలక్రమేణా ధనాశకు కక్కుర్తి పడుతున్న కొందరు వ్యక్తులు వేటగాళ్ల అవతారమెత్తి పచ్చని అడవిని నాశనం చేయడంతో పాటు జంతువులను భక్షిస్తుండగా సంబంధిత అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా విధులు నిర్వర్తించామా.. జీతం వచ్చిందా అనే రీతిలో పనిచేస్తున్న తీరు చర్చనీయాంశమవుతున్నది.తాజాగా కాటారం మండలంలోని మేడిపల్లి టోల్ గేట్ వద్ద అరుదైన వాలుగా జీవరాశిని రూ.70 లక్షలకు విక్రయించాలని తరలిస్తున్న వేటగాళ్ల ముఠాను అటవీశాఖ అధికారులు పట్టుకున్న ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

వాలుగపైనే సర్వత్రా చర్చ

ఆలుగు అతి ప్రాచీన్యమైన జీవరాశిగా దీన్ని భావిస్తారు.క్రమక్రమేనా ఈ జీవరాశి అతంరించిపోతుండగా ఇదే అదనుగా భావిస్తున్న స్మగ్లర్లు అనవసరమైన మూఢనమ్మాకాలను అంటగట్టి దీన్ని ఓ హాట్ ఆనిమల్ గా తీర్చిదిద్దిన తీరు అనిర్వచనీయమనే చెప్పుకోవచ్చు. ఇది చీమలు పురుగులను ఆహారంగా తీసుకుంటుండగా అతి సున్నితమైన జీవరాశిగా చెప్పుకుంటారు.ఇవి ఎక్కువగా దట్టమైన అడవీ,అధిక వర్షపాతం కురిసే ప్రాంతాల్లో ఈ జీవరాశులు ఉంటాయని వైల్డ్ లైఫ్ అధికారులు వెల్లడిస్తున్నారు. వాలుగా పై చర్మ పొలుసులు ఇంట్లో పెట్టుకుంటే తమ తలరాతలు మారుతాయని కొందరు భావిస్తుంటారు. అంతేకాకుండా చైనా దేశంలో ఈ జీవరాశిని సాంప్రదాయ వైద్యానికి ఉపయోగిస్తారనే బయట టాక్. ఈక్రమంలోనే అన్ అఫిషియల్ వైబ్ సైట్ల ద్వారా ఈ వాలుగుకు రూ.70 లక్షల రేటు కట్టిన తీరు తీరు తాజాగా వెలుగులోకి వచ్చింది.

కొనుగోలుదారుల అవతారమెత్తి

మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన నజీర్ తనకు పరిచయవ్యక్తులైన తాటి రాజ్ కుమార్,ఎండీ అంజాద్ అనే వ్యక్తులు ఆన్లోని డార్క్ డాట్ కామ్ అనే వెబ్ సైట్లో తమ వద్ద వాలుగా అమ్మకానికి ఉందని పొందుపర్చారు. ఈ క్రమంలో వెబ్ సైట్లపై నిఘా ఉంచిన చెన్నైలోని వైల్డ్ లైఫ్ అధికారులు స్మగర్ల వివరాలను తెలంగాణ అటవీ శాఖ అధికారులకు అందించారు. వెంటనే అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు కొనుగోలుదారుల అవతారమెత్తి తమకే కావాలని ఎక్కడికి రావాలంటూ ఆరా తీశారు. నిజమేనని నమ్మిన నజీర్ అండ్ టీం మేడిపల్లి టోల్ ప్లాజా వద్దకు రావాలని చెప్పి అక్కడికి వెళ్లగా పక్కా ప్రణాళిక ప్రకారం అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. విచారణ నిమిత్తం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్ర అటవీశాఖ కార్యాలయానికి తరలించగా శనివారం మీడియా ముందు స్మగ్లర్లను ప్రవేశపెట్టారు. అయితే ఈ ముగ్గురే కాకుండా మరో కాటారం, మహాముత్తారం మండలాలకు చెందిన గట్టు సమ్మయ్య, తాళ్లపల్లి శంకర్, ఊరుగొండ దేవన్న, పెద్ది లక్ష్మయ్య, నరివెద్ది వెంకటనారాయణ ప్రమేయం సైతం ఉన్నట్లు వెల్లడించగా అందులోని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం..

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

అక్షర దర్బార్ సంగెం : రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఏల్గూర్ రంగంపేట చెరువులో ముదిరాజ్ కులస్తులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పండుగలా నిర్వహిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నాదని అన్నారు.

బతుకమ్మ పాటను ఆవిష్కరించిన సీతక్క

అక్షరదర్బార్, హైదరాబాద్: సింగర్ సంతోష్, రచయిత ఆజాద్, ఎడిటర్ సుకుమార్ రూపొందించిన బతుకమ్మ పాటను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క తన నివాసంలో సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ పాటను మహిళలకు బహుమతిగా ఇచ్చినందుకు అభినందించారు. ప్రతి మహిళ గొంతెత్తి పాడుతూ, చప్పట్లతో ఆనందంగా ఆడుతూ... బతుకమ్మ వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించడం కోసం ఇలాంటి పాటలు దోహదపడతాయని పేర్కొన్నారు.

అలిపిరి @ ఆశన్న!

- సీఎం చంద్రబాబునాయుడుపై జరిగిన దాడిలో ఆశన్న కీలక భూమిక
- మాధవరెడ్డి, ఐపీఎస్ ఉమేష్ చంద్రపై దాడి ఆశన్న పనేనని పోలీసుల వెల్లడి
- మిలిటరీ దాడుల్లో నిపుణుడిగా ఆశన్న ప్రత్యేకత
- స్వగ్రామం ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట
- వరంగల్ లో చదువుతూ తొలుత ఆర్ఎస్‌యూ సిటీ బాధ్యతల నిర్వహణ
- అజ్ఞాతంలోకి వెళ్లాక స్టేషన్ ఘన్ పూర్ దళ కమాండర్ గా కార్యకలాపాలు
- సంచలనాలకు కేంద్ర బిందువుగా మారి.. మోస్ట్ వాంటెడ్ గా ప్రకటన
- ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ తో ఆయనపై మరోసారి చర్చ

అక్షరదర్బార్, నిఘావిభాగం : తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న. విప్లవోద్యమంలో అనేక సంచలనాలకు కేంద్ర బిందువు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మోస్ట్ వాంటెడ్. ఛత్తీస్ గడ్ ఎన్ కౌంటర్ నేపథ్యంలో మరోసారి ఈయన పేరు తెరపైకి వచ్చింది. ములుగు జిల్లా వెంకటాపురం(రామప్ప) మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన వాసుదేవరావు మూడున్నర దశాబ్దాల క్రితం ఉద్యమంలో అడుగు పెట్టాడు. ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లులో చదువుకుంటూనే పోరుబాట పట్టాడు. 35 ఏళ్ల క్రితం అప్పటి పీపుల్స్ వార్ అనుబంధ సంస్థ అయిన రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్ఎస్ యు)లో చేరారు. ఆర్ఎస్ యు వరంగల్ సిటీ బాధ్యతలు నిర్వర్తించారు. 1991 వరకు ఇక్కడ పనిచేసిన ఆయనపై నిర్బంధం పెరిగటంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. మొదట పీపుల్స్ దళ సభ్యునిగా చేరిన ఆయన ఆశన్న పేరుతో విప్లవోద్యమంలో అంచెలంచెలుగా ఎదిగాడు. అనతి కాలంలోనే స్టేషన్ ఘనపురం దళ కమాండర్ గా బాధ్యతలు చేపట్టి పార్టీలో తనదైన ముద్ర వేశాడు. దాడులతో అనేక సంచలనాలు సృష్టించాడు. మిలిటరీ పరంగా నైపుణ్యత కలిగిన నేతగా పార్టీలో తన ప్రత్యేకతను చాటాడు. చురుకైన కార్యకలాపాలతో జిల్లా కమిటీలో స్థానం పొందిన తర్వాత పూర్తిగా మిలిటరీ సైడ్ వెళ్ళాడు. యాక్షన్లలో సక్సెస్ తో చివరకు పార్టీ మిలిటరీ చీఫ్ వరకు స్పీడ్ గా దూసుకెళ్లాడు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో చరిత్రలో నిలిచిపోయిన పీపుల్స్ వార్ దాడుల్లో ఆశన్న క్రియాశీల భూమిక వహించారు.

అలిపిరితో అలర్ట్

2004లో తిరుపతిలో అలిపిరి వద్ద అప్పటి ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై పీపుల్స్ వార్ జరిపిన దాడితో ఆశన్న పేరు ప్రధానంగా తెరపైకి వచ్చింది. అలిపిరి వద్ద చంద్రబాబు ప్రయాణిస్తున్న వాహనాన్ని అప్పట్లో పీపుల్స్ వార్ నక్సలైట్లు పేల్చిన విషయం తెలిసిందే. ఒక ముఖ్యమంత్రిపై పీపుల్ వార్ జరిపిన ఈ దాడి అప్పట్లో జాతీయస్థాయిలో సంచలనం కలిగించింది. ఈ దాడిలో పాల్గొన్న నక్సల్స్ లో ఆశన్న ఉన్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆశన్నపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఆశన్న పీపుల్స్ వార్ మిలిటరీ యాక్షన్ టీం కమాండర్ గా బాధ్యతల్లో ఉన్నట్లు ఆ సమయంలో గుర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆశన్న అలిపిరి దాడి కంటే ముందు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో పీపుల్స్ సార్ జరిపిన పలు దాడుల్లో కీలకంగా వ్యవహరించినట్లు ప్రకటించారు. పీపుల్స్ వార్ నక్సల్స్ మందు పాతర పేల్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హోం మంత్రిగా పనిచేసిన ఎలిమినేటి మాధవరెడ్డిని హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలోనూ ఆశన్న పాల్గొన్నట్లు అప్పట్లో పోలీసులు అలిపిరి ఘటన తర్వాత వెల్లడించారు. అంతేకాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరంలో జరిగిన ఐపీఎస్ అధికారి ఉమేష్ చంద్ర హత్యతోపాటు పలు సంఘటనలకూ ఆశన్న నేతత్వంలో వహించినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఆశన్నను మోస్ట్ వాంటెడ్ గా ప్రకటించారు. ఈ క్రమంలో పీపుల్స్ వార్ పార్టీ ఆశన్నను సేఫ్ జోన్ కు పంపినట్లు తెలిసింది. ఆ తర్వాత మావోయిస్టు పార్టీలో ఆశన్న మిలటరీ విభాగానికి చీప్ గా వ్యవహరిస్తూ చత్తీస్ గడ్ లోని దండకారణ్యం కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. తాజాగా గురువారం రాత్రి ఛత్తీస్గఢ్ లో దంతేవాడ, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులో అబుజ్ మడ్ అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టుల్లో ఆశన్న ఉన్నట్లు స్థానిక ఆదివాసీలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని శనివారం పౌర హక్కుల సంఘం నేతలు ప్రకటించారు. ఇప్పటికే ఈ ఎన్ కౌంటర్లో చనిపోయిన 31 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక సంచలనాలకు కేంద్ర బిందువైన ఆశన్న ఈ ఎన్ కౌంటర్ మృతుల్లో ఉండొచ్చా ఉన్నాడని ఆదివాసులు అనుమానిస్తున్నట్లు పౌర హక్కుల సంఘం నేతలు పేర్కొనడంతో ఆయన ఉద్యమ ప్రస్థానంపై చర్చ తెరపైకి వచ్చింది.